నామిని సుబ్రహ్మణ్యం నాయుడు

**సంసారమన్నాక ఎన్ని అవసరాలు. ఒకసారి కేశవులు నాయుడు ఏదో అవసరం మీద సరోజ చెవి కమ్మలను మార్వాడీ అంగడిలో కుదవబెట్టినాడు. నెలకు నూటికి మూడు రూపాయిల వడ్డీ. మొన్ననే మార్వాడీ వాడి నుంచి, 'వాయిదా పోయింద'ని కాతికం (కాగితం) వచ్చింది.**

ఈ ఆపితి (ఆపద) సమయాన్ని తప్పించుకునేటందుకే యిప్పుడు కేశవులు నాయుడు పొట్టేల్ని కోసినాడు. లాబముండినా, నష్టముండినా కేశవులు నాయుడికే వుంటింది గదా. అందుకనే-ఒకటిని సగానికి అడిగే-బేరగాళ్లకు అమ్మకుండా ఆయనే కోసుకుంటువున్నాడు.

పొట్టేల్ని కోస్తున్న ఆ కొట్టంలోకి వొక్కొక్కరే సత్తు గిన్నెలు తీసుకొని వస్తా వుండారు. "నేను కత్తి గొంతు మీదికి రాబట్టే పొట్టేల్ని నరికినా. ఈ డబ్బుతో నగను మార్వాడీ వోడి దగ్గిర్నుంచి విడిపించుకొని రావాల. డబ్బు చేతిలో పెట్టేసి కూరను తీసక పొండి. మళ్ల నిష్టూరాలొద్దని ముందే చెప్పేస్తా వుండాను." అంటూ బియ్యాల కూరకోసరం వచ్చిన వాళ్లతో కచ్చితంగా చెప్పేసి నాడు కేశవులు నాయుడు.

పధ్నాలుగు కేజీల కూర-అప్పటికప్పుడే డబ్బు చేతిలో పెట్టి తీసకపోయే పద్ధతి మీదనే అయిపోయింది. కాళ్లూ తలకాయ కూడా అదే పద్దతి మీద ఎవురో తీసకపోయి నారు. ఇంక మూడు కేజీల కూర మిగిలిపోయింది. ఇంతలో వొకామె బాగా మాసిపోయిన కోకతో, కుంకుం బొట్టు లేని మొకంతో సత్తుగిన్నె చేత బట్టుకొని వచ్చింది. నలబై అయిదేండ్ల వయసు కలిగిన ఆమె ఆనదుమ తిరమల కొండకు పోయి గుండు గీయించు కోవడం వల్ల నెత్తి మీద వెంట్రుకలు వేలెడేసి కూడా లేవు. వెనకాన్నించి రెండు చేతుల్తో సత్తుగిన్నెను కూడా పట్టుకొని ఆమె కేశవులు నాయుడు దగ్గిరికి వచ్చి, "వోన్నా. కేజీ కూర గావాల. రూక మటుకు రేపిస్తా." అనింది. ఆమె నోట్లోని మాట నోట్లో వుండగానే కేశవులు నాయుడు,

'వల్లపడదు.' అని చెప్పేసినాడు.

ఆమెకు తలకాయ కొట్టేసినట్టయింది. "అడివిలో వుండే బందేరు చెట్టయినా వొకనాటికి పనికొస్తుందన్నా. నువ్వు కలిగినోడివి మాదిరిగా మాట్లాడొద్దు. నువ్వూ నా మాదిరే వద్దికి వుంటే సంగటికి లేక, సంగటికి వుంటే వద్దికి లేక, అరవాకొరవాగానే బతకతా వుండావు. నీకేమీ కుప్పలు కుప్పలుగా లేదు (ఆస్తి). నాబిడ్డ గర్బం మీద వుండాది. దాని నోరు చవి చెడిపోయింది గదా-ఈ బియ్యాల కూర అయినా పెడదాం రెండు పూటలని నీ దగ్గిరికి వొచ్చి (మనుసు చంపు కొని) అడిగినా. నోరంతా తెరిచి అడిగినందుకైనా-నువ్వు కేజీ కూర ఇచ్చి పంపరాదా? నేను నీతో కూడా పేగు తెంచుకొని పుట్టక పోయినా-వరసకు అప్ప చెల్లిని గదా. వన్నీ రకంగా నువ్వు అగుమానించవచ్చా? రేపు మరసనాటికి-నిన్ను నేను ఎగాదిగా మాస్తాననుకున్నావా? తిని ఏరిగేసే మాంసమెంతా ఎంత? మనిషెంత! థూ థూ—" ఆమె పొడుగ్గా నిష్టూరపోతూ సత్తుగిన్నెను వూగులాడించుకుంటూ పోయింది.

కేశవులు నాయుడు పొడుగ్గా గాలి వొదిలి పంచె కట్టులోని బీడీ తీసుకుని ముట్టించుకొన్నాడు. ఇంతలో వూళ్లో వుండే పలుకూటం (స్కూలు)లో చదువు చెప్పే అయ్యవారి భార్య వచ్చి ఒక కేజీ కూర తీసకపోయింది.

మిగిలిన రెండు కేజీల్లో వొక కేజీ యింటికి తీసుకుని పోదామనుకున్నాడు. 'మేపిన మనకు కూర లేకుంటే ఎట్ట?' అనుకున్నాడు.


ఆర్ముగాన్ని పిలిచి వొక కేజీ కూరను చేతిలో పెట్టి-తమ్ముడు సిద్దమనాయుడి యింటికి పంపించినాడు.

చేతిలోని కేజీ కూరను చూసుకున్న ఆర్ముగానికి బలే కుశాల కలిగింది. ఇంటికి వచ్చి, "అమ్మా, పెదనాయిన మనకు కూర పంపినాడు. దూరంగా వుండిన నన్ను పిలిచి నా చేతిలో పెట్టినాడు. అప్పటికే నీల చింతకాయల పని ముగించి నీళ్లల్లో బియ్యం నానబోస్తా వుండింది.

సంగటీ, బియ్యాల (మాంసం) కూరా చేసేసింది నీల. చట్టిలో బియ్యాల కూర వుండాది గాబట్టి సరస్వతి, ఆర్ముగం కళకళలాడి పోతా వుండారు. 'రోజూ మాంసం కూరే అయితే నా బిడ్డల్ని చూసే దానికి రొండు కండ్లూ చాలవనుకో-' అనింది నీల. ఈ మాట వినిన సరస్వతి నీల కాళ్లను కావిలించుకొని మొకం దాచుకొనింది. కాళ్లూ జేతులూ సుబ్బరంగా కడుక్కొని అందురూ కూర్చున్నారు. మద్య మద్య నీళ్ల కూడా తాగకుండా రెండు ముద్దలు తినేసి చెయ్యి కడుక్కున్నాడు సిద్దనాయుడు. రోజూ అయితే ఆయన, 'ఈ బెండకాయ కూర జూడు-నీళ్ల నీళ్లగా ఎంత పలచంగా వుండాదో!' అంటూ సొట్టలు చెప్పేవాడు. ఈ రోజు నోటి మాట ఎత్తకుండా రెండు ముద్దలూ తినేసి, వీదిలోకి పోయి వీమిడి వీది, తే(న)పుకుంటూ లోనికి వచ్చినాడు. ఆర్ముగం ఎముకల్ని కూడా వదలకుండా, నమిలేసినాడు. కానీ సరస్వతి మాత్రం ఎముకల్ని

"సంపంగి తోట" శీర్షికన వర్ధమాన రచయిత(త్రు)ల నవలికలు, పెద్ద కథలు ప్రచురిస్తాము.

—ఎడిటర్




మిగిల్చేసింది. "కండల్లో ఏముంటాది? ఎముకల్లోనే గదా సత్తా అంతా వుండేది." అంటూ నీల సరస్వతి మిగిల్చిన ఎముకల్ని నమిలేసింది. ఆ నమలడమే నీలకు మిగిలింది. ఆమె సంగటిలో పులుసు మాత్రమే పోసుకునింది గాని వొక్క తునక గూడా వేసుకోలేదు. పిల్లకాయలు తినడానికి రాత్రికి కూడా కొంచెం కూర దాచి పెట్టింది.

నీల మట్టి మూకుడు చేతికి తీసుకుని, సంగటి ముద్దా, కూరా వేసుకొని సుందరమ్మ దగ్గిరికి వచ్చింది. పిల్లకాయలంతా తిన్నారా?' అని మాటవరసకు అడుగుతూ మూకుడు అందుకొనింది సుందరమ్మ. "తిన్నారు. నువ్వు తిను" అంటూ ఎడమ చేతిలో వుండిన నీళ్ల చెంబును కింద పెట్టి గుడిసెలోకి వచ్చేసింది నీల.

మూకుడులోని తునకల్ని పిసికి పిసికి చూస్తే సుందరమ్మకు నోట్లో తేమలేకుండా పోయింది. మూడు తునకలు, రెండు ఎముకలు మాత్రమే వుండాయి మూకుడులో. పువ్వులు పడిన సుందరమ్మ కళ్లల్లో నీళ్లు కమ్మినాయి.

'ఈ ముద్ద సంగట్లో చేరెడు మెత్తని కూర వేసుంటే నా మనుసుకు ఎంత నిమ్మళం కలిగి వుండును! ఒకవేళ అది (నీల) అంత కూర వేసి వుండినా-నేనొక్కదాన్నీ ముందూ వెనకా చూడకుండా తినేసి వుంటానా? ఛీ ఛీ, దాని (నీల) బిడ్డల్నే పిలిచి నాకు వేసిన కూర అంతా వాళ్లకే తినిపించి వుండనా! మంచివాళ్ల బుద్ధి మాంసం కాడ తెలిస్తుందంటారు. చెడ్డనా సవితీ... చెడ్డనా సవితీ...' కండ్లల్లో నుంచి కారిన నీళ్లు సుందరమ్మ ముక్కు మీద నిలిచాయి.

'చెవుల్లో కమ్మలు వుండబట్టి ఈ మాత్రం ఎముకలైనా! అవి లేకుంటే నన్ను నిలువునా-ఈ గొడ్ల కొట్టంలో-ఎండబెట్టి వుండదా పస్తులతో! నాసవితీ, నువ్వు నా కమ్మల కోసం అని నీ చేత్తో నాకు సంగటి వెయ్యవద్దు. నీ చెడ్డ బుద్ధి ఎంత వుండినా, నేను పచ్చినాక ఈనా కమ్మలు నామనువరాలికే'-అనుకొనింది సుందరమ్మ. ఆమె మనస్తాపంలో ఆమె వుండిపోయింది.

ఆర్ముగం, సరస్వతి మూతులు తుడుచుకుంటూ సుందరమ్మ పిలిచినా పలక్కుండా యింట్లోకి పోయినారు. నీలకు సంగతి తెలిసినా, "ఏమిరా ఎక్కడనించి వస్తుండారు? మూతులు తుడుచుకుంటూ వుండారే-ఎక్కడ తిన్నార్రా?" అనడిగింది మెల్లంగా.

"యిప్పుడే తిన్నాం, వొద్దంటా వుండినా మా పెద్దమ్మ (సరోజ) సంగటి పెట్టింది." అని చెప్పినాడు ఆర్ముగం. నీల నవ్వుకొనింది. "ఓయ్యల కూర ఎంతెంత వేసింది మీ పెద్దం?" అనడిగింది. "రెండు గెంటెలు (గరిటలు) వేసింది. నాకు రెండు, అన్నకు రెండు." అని చెప్పింది సరస్వతి. నీలకు బలే కుశాల కలిగింది.

ఈ లోపల ఆర్ముగం చెప్పినాడు. "అమ్మా, అమ్మా. పెద్దమ్మ కేజీ కూరకు-డబ్బు తీసుకొని రమ్మంటా వుండాది. ఇందాక చెప్పింది. పజ్జెనిమిది రూపాయలంట. మాపెదనాయిన డబ్బు తీసుకొని అర్జంటు మీద తిరపతికి పోవాలంట."-ఆర్ముగం గుక్క తిప్పకొకుండా చెప్పేసినాడు.

ఆర్ముగం మాటతో గభీమనింది నీలకు.

'తినిన చెయ్యి తడారక ముందే డబ్బు కోసం పంపించింది గదా. ఈ మోసం ముందే తెలిసి వుంటే - వాళ్ల మాంసం కూరను నా గడప ఎక్కనిచ్చే దాన్నే గాదు.' అనుకొనింది నీల. 'మనుషులు యింత కరట్టుగా ఎట్ట వుంటారో ఏమో! అదేమన్నా మూడు నూర్ల రూపాయిలకు కొనిన పొట్టేలా? ఎప్పుడో చిన్నప్పుడు పట్టుకొని వెంట మేపింది గదా! ఒక్క కేజీ కూర 'పోనీ' అని వొదిలెయ్య రాదా?' - నీల మనసుకు కష్టం తెచ్చి పెట్టుకొనింది.

వూరిమీద పోయి ఎక్కడో చేబదులుగా ఇరవై రూపాయిలు తెచ్చింది. "రెండు రూపాయలు మనకు తిరిగి రావాల. తీసకరా." - ఇరవై రూపాయలను ఆర్ముగం చేతిలో పెట్టి, పక్కింట్లో వాళ్లకు వినిపించే రీతిగా గొంతు పెంచింది నీల.

ఇది వినినసరోజ, "మాంసానికిడబ్బు అడిగినందుకు నీ మరదాలుకు ఎంతో నిష్టూరమో చూడు -" అనింది కేశవులునాయుడితో.

"మనకు రావలసిన దుడ్డు (డబ్బు) మన చేతిలోకి వచ్చేస్తా వుండాది గదా. ఎన్ని అనుకుంటే మనకేమి?" అన్నాడు కేశవులునాయుడు.

ఆర్ముగం మాటాపలుకూ లేకుండా వొచ్చి యిరవై రూపాయల కాగితం సరోజ చేతికిచ్చి, రెండు రూపాయల చిల్లర కోసం అన్నట్టుగా నిలబడి నాడు. సరోజ ఆర్ముగానికి ఇవ్వాల్సిన రెండ్రూపాయలూ యిచ్చేసింది. ఆర్ముగం పోబోతుండగా ఆపి, "మీ అమ్మకు చెప్పద్దు, కొడకా. పుస్తకమన్నా ఏమన్నా కొనుక్కో." అని పది రూపాయిలు కాగితం వాడి చొక్కా జోబీలో పెట్టింది. "పుస్తకాలన్నీ వుండాయి పెద్దమ్మా." అంటూ వాడు చొక్కా జేబీలో వుండిన పది రూపాయిల కాగితాన్ని నిక్కర జేబీలో పెట్టుకున్నాడు. "రాత్రికి అన్నం మీ ఇంటికాడ తినద్దు. చెల్లీ నువ్వూ ఇక్కడ తిందువు గాని. మరిచిపొయ్యేవు రే." అనింది సరోజ గడపదిగిన ఆర్ముగంతో.

ఆర్ముగం రెండు రూపాయిలూ అమ్మకిచ్చేసినాడు. పది రూపాయల సంగతి మాత్రం బైట పెట్టినవాడు గాదు.

నీల, మొగుడు యింటికి వొచ్చినాక గుసగుసగా అనింది: "నీ అన్నా వొదినా - వూరికినే కేజి కూర పంపినారని అనుకొనేవు. అదేం గాదు. నా మానం తీసి, మాకులకు కట్టేసి వొసూలు జేసుకున్నాడు. అప్పుజేసి - వాళ్ల పజ్జెనిమిది రూపాయలూ వాళ్లకు చెల్లించేసినా, ఇప్పుడు - శెనగలు తిని చేతులు కడుక్కున్నంత ఆ(హో)యిగా వుండాది నాకు."

ఇందుకు బదులుగా సిద్దమనాయుడు ఏమన్నా మాట్లాడలేదు. నోటినిండకే నవ్వి, "అంత కష్టంగా వుండి, ఎంత సంపాదిస్తారో అంతా సంపాదించనీ. వాళ్ల మిగులు బాటంతా మన పిలకాయలకే గదా. (వాళ్లకేమన్నా పిల్లకాయలుండారా? వాళ్లు సంపాయించిన సంపాదనను అనుభోగించేటందుకు?)" అన్నాడు.

పొద్దు (ఆకాశంలో) నడిమిట్టన వుండాది. ఎండ మిడిమేలంగా కాస్తావుండాది. శెనగచెట్టు వున్న కయ్యి గనిమ(ట్టు) మీద గొంతు కూర్చొని పచ్చటి [illegible] కసువు (గడ్డి)ను కొడవలిలో కోస్తా వుండాది సరోజ.

సరోజకు దప్పికగా వుండి నోరెండుకు పోతావుండాది. అందుబాటులో ఎక్కడా కాలవలో నీళ్లు పోతా లేవు. ఎంగిలి మింగుతూ పని కానిస్తా వుండాది. గనిమ కిందన వుండిన తట్టలో పచ్చి కసువు సగానికి పైన్నే నిండిపోయింది.

ఎదురుగుండా బలిసిన వొక తెల్లటి ఎద్దు కనిపించే సరికి బిత్తరక పోయింది సరోజ. ఎద్దు ముక్కుకు జిఒబరం వుండాది. చూడబయం గొలిపే దాని కొమ్ములకు ఇత్తడి కుప్పలు వుండాయి. నడుముకు నల్ల చెంట్రుకల దారం వుండాది. దాన్ని చూడంగానే- ఇది దేవరెద్దు! - అని తెలిసిపోతా వుండాది. అది మామూలు ఎద్దు మాదిరిగా గాకుండా -పుట్టినప్పట్నించి రాజబోగం జూసిన గొడ్డు మాదిరిగా కనిపిస్తా వుండాది. దాని మెడ మీద కాడి మోపిన ఆనవాలు ఏమీ కానరావడం లేదు.

సరోజకు గుండెలు నీళ్లయినాయి. మట్టూ జూస్తే

కనుమాపులో నరమానుడే లేదు. బలమైన కండల్ని వూగించుకుంటూ, మెడలోని గంటను మోగించు కుంటూ ఎద్దు సరోజకల్లా నేరుగా వచ్చేస్తా వుండాది.

లేచి పరుగెత్తదామంటే సరోజకు కాలూ చెయ్యి ఆడలేదు. గొంతులో నుంచి మాట, అరుపు వచ్చింది గాదు.

దగ్గిరికి వొచ్చేసిన ఎద్దుతో, "ఎద్దా, ఎద్దా! నీకు పుణ్ణెం వుంటాది, ఎద్దా! నన్ను కుమ్మబోకు. నీకు దండం పెడతా, నన్ను కుమ్మబోకు!" సరోజ అనింది. ఎద్దు కుమ్మకుండా నిమ్మళమైన దాని మొకంతో నవ్వింది.

"నరులారా, నేను ఎద్దును గానే! దేముడ్ని, యెంగ ఓస్వర సామిని. నేను నిన్ను కుమ్మి యి(హి)ంస పెట్టేటందుకు రాలా. నీకు వొరమిచ్చే టందుకు వొచ్చినా. నీ కడుపున పుడతానని చెప్పేటందుకు వొచ్చినా. తెల్లవారినాక నా కొండకు రా." అనేసి ఎద్దు వున్నట్టుండి మాయమైపోయింది.

సరోజకు అప్పటికప్పుడే మెలకవ వచ్చింది. వీధిలోని మంచం మీదనుంచి దిగి, కేశవులునాయుడ్ని లేప కుండా, యింటి బీగం (తాళం) తీసి లోనికి వచ్చింది. అగ్గిపుల్ల గీసి ముట్టించింది. గుడిసెలో పొగమారి వుండిన యెంగఓస్వర సామికి దండం పెట్టుకొనింది.

'మహాన్నబావా! మాట నిలుపుకో నాయనా!' అని వేడుకొనింది.

సరోజకు పెండ్లయి పద్దెదేండ్లు కావస్తా వుండాది. బిడ్డలు కలగక పోవడం ఆమెకు బలే మనస్తాపంగా వుండేది. మాసిన కోకా మాసిన రైకా వేసుకుని ఎండలో పనిమీద పడి అల్లాడతా వుంటే వాళ్లావీళ్లా, "ఏమే సరోజా! ఈ మాదిరిగా అల్లాడి ఆకులు మేస్తావుండావు. పొయ్యేటప్పుడు ఏమి ఎత్తుకు పోబోతావు? బిడ్డా బీర కాయ లేని దానివి-వొంటికి సుకం కలిగేటట్టు బతు కేమి!" అనినపుడు సరోజ మనసుకు మరింత కష్టం వేసేది. తెల్లవారీ తెల్లవారంగానే నీలా సరోజలు యిద్దరూ ఇంటిముందరకు వచ్చి ముగ్గులు పోసేవాళ్లు. సరోజ నిమిసంలో ముగ్గు పూర్తి చేసేసేది. కానీ, నీల కాళ్లను కావినించుకుని వుండే సరస్వతి—అమ్మ పెట్టే చుక్కల్ని తుడిపేస్తూ వుండడంతో-నీలకు కాలు (పావు) గంట పట్టేది ముగ్గు పోయడానికి. సరోజ—ముగ్గు చకచకాపోసేటప్పుడల్లా దిగులు దిగులైపోయేది.

'నా కేమన్నా తల నెరిసిందా? నడుం వొంగిందా?



పిలకాయల్ని కనే వొయిసులోనే వుండామగదా!'—ఠ కల నిజమవుతుందనే అనిపిస్తా వుండాది సరోజకు.

వీధిలో మంచం మీద పడుకొని వుండిన కేశవులు నాయుడ్ని నిద్దర లేపి యింట్లోకి తోడుకొనిపోయింది. కల అంతా—పూసగుచ్చినట్టు చెప్పింది. కేశవులు నాయుడు నోట యింకోరకం మాట పెట్టకుండా, చేతులు జోడించి ఇదేమాట అన్నాడు. "దేముడు అనుకుంటే అదెంత సేపు పని. అంతా ఆయన దయ."

"అయితే రేపు కొండకు పోదామంటావా?" అన డిగింది సరోజ.

"ఆ మాట విన్నంగా అంటావా. తప్పకుండా పోవాలగదా." అన్నాడు కేశవులు నాయుడు.

తిరుమల కొండ వాళ్లకు దూరాభారం గాదు. (దిగవ) తిరపతికీ ఆ వూరికీ రూపాయ బస్సు టికటు. అంతే! తెల్లారి ఎలబారితే సందేళకంతా దేముడ్ని దరి శెనం జేసుకుని ఇల్లు జేరొచ్చు. అయినా న్నూర్రూ పాయలు అప్పు జెయ్యాల. వద్దేళకంతా నూరురడీ జేస్తానన్నాడు. సరోజను—యింక మళ్ళీ నిద్దరపోకుండా- ఇల్లు అలికే పని చూడమన్నాడు.

మళ్ళీ సరోజకు నిద్దరపట్టలేదసలు.ఆమె ముట్టించిన దీపం ఆర్పలేదు. కొట్టంలో రెండెద్దులు, ఒక ఎనుము వుండాయి గానీ వాటి పేడతో— ఇలుమంటి సమ యాన—ఇల్లు అలకరాదనిపించింది. ఎక్కడైనా గోవు

వచ్చే వారం

ముళ్ళపూడి వెంకటరమణ

కుమార సంభవం

తప్పక చదవండి


పేడ అవితే బాగుండునవిపించింది. ఆవులు శారదమ్మ గొడ్ల.కొట్టంలో రెండు వుండాయి. అందుకవి రెండు బారలు అవతల వుండే ఆ కొట్టంలోకి దూరింది. శారదమ్మ ఆవేళప్పుడు ఎక్కడ వుండిందో ఏమోగానీ, "ఎవురాడ నా గొట్టంలోకి పోయింది ఎవుత్తె అది? యాడ బడిన నా సవితి అది? " అంటూ అరిచి గోలజేసింది. పేడకోసరం వొంగబోయిన సరోజ ఆగి, "నేవక్కా, నేను." అని పమాధానం పలికింది. సరోజ మళ్ళీ ఏదో అవబోతుంటే, " ఏమే, సరోజా. ఇది నీకు వాయంగా వుంటే చెప్పు. నీ కొట్టంలో అన్ని గొడ్లు పెట్టుకొని —నా కొట్టంలోకి పేడకు రావడం నీకు వాయంగా వుంటే చెప్పు. నాకు రెండెకరాల పేద్దిం వుండాది. అందులోకి ఈ (యూ)రీ కొనలేక చస్తా వుండాను. తెల్లారి లేచే కొందికి మూద్దుమ గదా— కొట్టంలో ఒక్క పేడ కడి (ముద్ద) కూడా వుండటం లేదు. దొంగనుపడదామని ఈ రోజు దాపున కాపు గాచినా." అంటూ శారదమ్మ అడ్డం వచ్చి పుస్తకం తెరిచి చదివినట్టుగా మాట్లాడింది. "అక్కా, అక్కా పరగడుపున్నే నన్ను దొంగను చెయ్యద్దు. కనాగష్టం పేడను నేను దొంగిలిద్దునా, ఏమి? నాకు గొడ్డూ గోదా లేదా ఎట్ట? గాడిదలు మాత్రమే వుండే చాకలిదాన్నా ఏమి నేను? తెల్లారితే (తిరమల) కొండకు పోదామను కుంటిమి. ఆవు పేడతో ఇల్లలకాలని——" కలవచ్చిన పంగతి కూడా చెప్పేసింది సరోజ.

దీంతో నిప్పుల మీద నీళ్ళు జల్లినట్టయిపోయింది శారదమ్మ. "దేవుడు. దరమ్మావ నీ కోరిక తీరితే పరవాలా. నాకూ కుశాలే! " అన్నింది. సరోజ రెండు పేడకళ్లు (ముద్దలు) అరిచేతిలో పెట్టుకొని బయట పడుతూ వుంటే శారదమ్మ నిష్టూరంగా మనసులో



చీకట్లో నిలిచి పోకండి!

మీ లిటిల్ జెనీ జెనరేటర్
బుక్ చేసుకోండి.
ఇప్పుడే, ఈ క్షణమే!

లిటిల్ జెనీ



లిటిల్ జెనీ 900
గరిష్ఠ AC అవుట్ పుట్ — 780 VA



లిటిల్ జెనీ 2000
గరిష్ఠ AC అవుట్ పుట్ — 1700 VA

అందిస్తున్నవారు బిర్లా యమాహా

బుక్ చేయు స్థలం:

రావుసన్స్ ట్రాక్టర్ & స్కూటర్ డివిజన్
గాంధీనగర్, విజయవాడ-3 ఫోన్: 77018
ట్రంకురోడ్, ఒంగోలు ఫోన్: 2050.

EXPRESS

అనుకొంనింది: 'దీనికి ఆవులు లేవు, నిజమే. వొక మంచి పనికోసరం ఆవుపేడ కావాల్సి వొచ్చింది. నా కొట్టంలో దూరింది. అందుకు నేనేమీ కాదనను. అవితే, దీనికి ఎద్దుగొడ్లు రెండు వుండాయి గదా. వాటి పెడ కొంచెం తీసుకొచ్చి దానికి బదులుగా నా ఆవుపేడ తీసకపోవచ్చు గదా— ఇది పెద్దమనిషి అయితే! దీని కొట్టాంలోని పేడ మాత్రం వెక్కు వెదరకుండా దీని దిబ్బను చేరాల. నాపేడ మాత్రం అలకడానికి దీని యిల్లు జేరాల. ఎక్కడ పుట్టినాయె ఈ నాయాలు. అందురూ దొంగముండలే!

సరోజ యింటి పనంతా కానిచ్చేసింది. పొద్దు నాలుగు బారలు ఎక్కేసరికి—ఆమె (తిరమల) కొండ మీద తినడానికి పెరుగన్నం కూడా తయారుజేసేసింది. ఆ లోపల చేతులూగించుకుంటూ కేశవులు నాయుడు వచ్చినాడు. "డబ్బు వక్కపడింది?" అనడిగింది సరోజ ఆత్రంగా. "కుదిరింది, కుదిరింది!" అని చెప్పినాడు కేశవులు నాయుడు.

ఒంటి మీద పోసుకోవడానికి మొగుడికి వుడుకు నీళ్లను బకెట్లోకి (పొంతలోనుంచి) తోడింది సరోజ. కూకుడుకాయల వూటతో తల(ంటు)కు కూడా పోసుకున్నాడు కేశవులునాయుడు. ఉతికిన పంచె, అత్తగారు పదైదేండ్లకు ముందర కుట్టించిన పెరికాట్ను చొక్కాయ వేసుకున్నాడు.


సరస్వతి అమ్మతో కూడా చే(ం)దబావి దగ్గిరికి పోతూ వుంటే, "సరస్వతీ! ఇట్రామ్మా! " అని పిలిచింది సరోజ. సరస్వతి పెద్దమ్మ పిలస్తావుంటే చెవులో వేసుకోకుండా దానిపాటున అది పోతానే వుంది. సరోజ పరుగున వచ్చి సరస్వతిని చంకకు ఎత్తుకొనింది. అప్పుడు నీల మొకం కళకళలాడించిందే గాని వద్దంగా పెట్టుకో లేదు. ఒకవేళ సరోజ దగ్గిరికి పోనని సరస్వతి ఏడవబోతే, 'పిలిచినప్పుడు పోవాల.' అని కసరదామని కూడా అనుకొనింది. అవితే సరస్వతి ఏడవలేదు. పెద్దమ్మ చంకన జేరి నవ్వతా వుడింది.

'ఎక్కడికబ్బ పయానం? తెల్లారిలేచి యిల్లు అలకడం ఏంది? అన్నాలు వొండి దిరగబో(మె)తలు పెట్టడం ఏంది? అమ్మగారింటికి పయానమా, ఏమి? అనుకొంటూ నీల చేంతబాయి దగ్గిరికి పోయింది. అక్కడ నీలను వారగా పిలిచింది శారదమ్మ. సరోజకు వచ్చిన కల ఆమెకే వచ్చినట్టుగా—పొల్లుబోకుండా అంతా చెప్పేసింది శారదమ్మ.

మళ్ల అక్కడ వుండడానికి సకింపనే లేదు నీలకు. ఆమె మూతి మూరడు పొడుగు పోయింది. ఇంటికి వచ్చి నీళ్ల బిందెను దించకనే " సరస్వతీ! యాడ చచ్చినావే ఈ(పే) నవు ముండా. రావా, యిట్ట!" అంటూ అరిచింది.

సరస్వతి అమ్మ పెట్టిన కేక వినినా పెద్దమ్మను విడిచిపెట్ట లేదు. సరస్వతి పెద్దమ్మ చేత తలంటు పోయించుకొనింది. తల (కాయ) దువ్వించుకొనింది రెండు మల్లె పూవులు పెట్టించుకొనింది.

సరస్వతిని చంకనపెట్టుకొని సరోజ, ఏవో సామానుతో వుండిన చేతిసంచిని పట్టుకొని కేశవులునాయుడు




(కొండకు పోవడానికని) వీధిలోకి వచ్చినారు. గడప మీదే వుండిన నీల, "వాసే, మా... సిగ్గులేని ముండా, యిట్టారా!" అని పిలిచింది కూతుర్ని. సరస్వతి దిగులైన మొకంతో పెద్దమ్మ కల్లా జూసింది. సరోజ అడుగు ముందుకు వేసింది.

"సరస్వతీ! చంక దిగతావా, దిగవా! గొంతుమీద కాలేసి తొక్కేస్తాను లంజా! మరేదగా చంకదిగు. మొన్నగాకమొన్న నాబిడ్డలు నా మొకాన వుండకూడదని కోరుకొనింది. అటువంటి మనిషి చంకనెక్కేటందుకు సిగ్గులేదంటనే అరవదానా!"— గెట్టింగా అరిచింది నీల.

సరస్వతి పెద్దమ్మ చంకలోనుంచి దిగజారబోయింది. సరోజ సరస్వతిని కిందికి దించివేసి నీలకల్లా ఎగజూసింది. నీల మొకం మసిచట్టి (కుండ) మాదిరి వుంది. సరస్వతి బెదురు బెదురుగాతల్లిని జేరింది. కూతురి వీపు వాయించేసింది నీల. "మామీద కోపాన్ని పసిబిడ్డ మీద ఎందుకు చూపిస్తావు? నీకు అంతకసిగా వుంటే నీ గొడ్లకొట్టాంలో వుండే పారక (చీపురు)తో మమ్ముల కొట్టుగాని—" అనింది సరోజ విష్టూరంగా. ఈ మాటలు వినిన నీల, ఇందాకా సరోజ వేసిన కూతురి జడలను విప్పేస్తూ," మీకు మాకూ ఏమి సమందం వుందాది? మీరెవురో, మేమెవురమో! మిమ్ముల్ని మేమెందుకు కొడతాముమ్మా!" అంటూ, సరస్వతిని కొట్టుకుంటూ ఇంట్లోకి పోయింది.

నీళ్లుకమ్మిన కండ్లను తుడుచుకుంటూ పుత్తిచంకతో కదిలింది సరోజ. ఆపాటికే కేశవులు నాయుడు — అక్కడ ఆగకుండా — ముందుకు పోయి వుండినాడు. సరోజ, శారదమ్మ దగ్గిరికి పోయి మళ్లీ బస్సుబాట చేరుకొనింది. శారదమ్మ, "నేనే చెప్పినాను దానికి. ఏమి, కుళ్లుకుంటూ వుండదా, ఎట్టా?" అనింది. ఏమీ మాట్లాడకుండా సరోజ బాటచేరింది.

"సరస్వతి ఎక్కడ?" అనడిగినాడు కేశవులు నాయుడు.

"చెడ్డనా సవితి, చెడ్డనాసవితి, చెడ్డనా సవితి — " మూడుసార్లు మూడు రకాలుగా అనింది సరోజ.

"ఏంది, చెప్పు?" అన్నాడు కేశవులునాయుడు.

"మనం దేవుడి దగ్గిరికి పోకముందే... నీ మరదాలు ఈపాటికి ముడుపు కట్టేసి వుంటాది— మనకు పిలకాయలు పుట్టకూడదని. మనకూ వొక బిడ్డ పుడితే మన ఆస్తిదానికి... దాని బిడ్డలకి దక్కదు గదా. అదీ దానికడుపు మంట. చెడ్డముండ... థూ థూ —" అనింది సరోజ.

పొద్దుపోయే లోపలనే వాళ్లు కొండమీద మంచి తిరిగొచ్చేసినారు. తిరిగివచ్చేటప్పుడు ఇరవైరూపాయలకు సరస్వతి కోసరమని వొక గవును — రేడీమేడుది — తీసుకొనింది సరోజ. మీటరు మీద పన్నెండు రూపాయలు పెట్టి అర్ముగానికి వొక గళ్లగళ్ల చొక్కాయి కొనింది. ఇద్దరికీ స్వామి బొమ్మలు కలిగిన వుంగరాలు కొనింది.

సరోజ ఇంటికి వొచ్చీ రాంగానే వొక సత్తుగిన్నెను చేతికి తీసుకొని అందులో — నాలుగు దోసిళ్ల బొరుగులు, రెండు (కొండ) లడ్లు, వొకవడ, దోసెడు శెనగపప్పు, అరడజను అం(ర)టి పండ్లూ వేసి, సాయంగా నీల యింటికిపోయి సత్తుగిన్నె అక్కడ పెట్టేసి, సరస్వతినిజవురుకొని (ఆత్రంగాఎత్తుకోవడం) వచ్చేసింది. సరస్వతికి కొత్తగవును వేసింది. "ఇప్పుడు నువ్వుబలేవుండావు. జయపరద నీకాళ్ల సందున దూరాల్సిందే!" సరస్వతికి గెట్టింగా, ఎదకేసి అదుముకొనింది సరోజ. అర్ముగానికి తీసుకొచ్చిన చొక్కాయగుడ్డను తీసుకొని — గుడ్డలు కుట్టే సాయిబూ దగ్గిరికి వచ్చింది. "తొందరగా కుట్టుసాయిబా. వాడు ఇస్కూలుకు పోయే పిలగాడు గదా. తొందరగా కుట్టు" అని వొత్తిడి పెట్టింది. "పిలగాడు ఇస్కూలు మంచి ఇంకా రాలా. వొచ్చీరాంగానే అల్తి (కొలత) కోసరం నీ దగ్గిరికి అంపిస్తా". అని చెప్పేసి యింటికి వొచ్చింది.

ఆర్ముగం ఇస్కూలు నుంచి ఎప్పుడొస్తాడా — అని కనిపెట్టుకొనింది సరోజ. వాడు వస్తానే టయిలరు దగ్గిరికి పంపించింది.

కొంచేపు తాలి (తరువాత) నీల – ఖాళీ సత్తు గిన్నెను సరస్వతి చేతపెట్టి, "మీ పెద్దమ్మకు ఇచ్చేసిరా!" అని అంటూ వుండడం సరోజకు వినిపించింది.


సరస్వతి — ఇంటికి వచ్చినాక సరోజ అడిగింది: "సరసా, సరసా! మీ అమ్మ లడ్డు తినిందా?"

తినిందని చెప్పడానికి సరస్వతి 'ఓ' అని బారదు పొడుగు దీర్ఘం తీసి, "లడ్డును కండ్లకు అద్దుకొని తినింది మా అమ్మ" అని చెప్పింది.

ఇందుకు సరోజ కుశాల పడింది.

## 5

కేశవులు నాయుడు బావి దగ్గిరికి వచ్చినాడు. వాళ్ల నాయిన సంపాయించింది వొకేవొక ఎకరా కయ్య అందులో కేశవులు నాయుడి భాగానికిగాను ఎనిమిది గుంటలు వచ్చింది. ఆయన తమ్ముడు సిద్దమనాయుడు భాగానికి గాను ఏడు గంటల కయ్య పోయింది. కేశవులు నాయుడు తండ్రికి పెద్దకొడుకు గావడం వల్ల— ఆయనే వాళ్ల నాయిన వచ్చిపోయినప్పుడు తలగొరివి పెట్టినాడు. అందుకు గాను వొక గుంటనేల ఆయనకు ఎక్కువగా వచ్చింది. (జ్యేష్ఠ భాగం అంటే యిదే.) నీటి సౌకర్యం కోసం గాను ఆ ఎకరానేలకు వొక బావి వుండాది. ఆ బావిలో అన్నాదమ్ములిద్దరికీ మూడు గంటల భాగం వుండాది. కేశవులు నాయుడికి వొకటిన్నర గంట, సిద్దమనాయుడికి వొకటిన్నర గంట.





సందేళ ఆరుగంటలయ్యింది. అప్పటికే ఎండాకాలం పెట్టి వుండడం వల్ల యింకా పొద్దుగూట్లో పడలేదు. ఇప్పట్నించి ఏడున్నర గంటలదాకా బావిలోని వూట అంతా కేశవులు నాయుడి కయ్య పరమే. కేశవులు నాయుడు ఎనిమిది గుంటల్లోనూ వేరుశెనగ చెట్టే వేసినాడు. ఇంక రెండు తడులు పారితే, ఆ తోటను పెరికేసి కాయలను వొబ్బిడి చేసుకోవచ్చు.

కేశవులునాయుడు మూడు ఆర్సుపవరు మోటారు సిచ్చిని వొక్కినాడు. నీళ్లెత్తింది మోటారు. అది మంచి వూట బావి. అయితే వూట అంతా బావి పక్కన్నించే వస్తుంది. ఎండాకాలంలో కూడా అది వొక మోటారుకు నీళ్లందిస్తాది. అన్నాదమ్ములిద్దరికీ వొకేవొక మోటారు. ఎవురెన్ని యూనిట్లు వాడుకుంటే, ఆ లెక్క ప్రకారం కరంటు శార్జీ కట్టేస్తారు.

కేశవులు నాయుడు నీళ్లను కయ్యలో పెట్టేసి మళ్ళీ మోటారు దగ్గిరికి వచ్చి మూసేసరికి—మోటారు నీళ్లెత్తకుండా మూగెద్దు మాదిరిగా నిలిచిపోయి వుండాది. ఇంతలోనే ఆయన ముక్కులకు కమురు వాసన తగిలింది. కేశవులు నాయుడు బిత్తరపోయి మోటారు సిచ్చిని వొక్కినాడు. 'గుయ్' మని కూడా మిసిను సౌండు చెయ్యలేదు. 'వొరె, దీనమ్మా నాయలీ మిసనా! పైరు వోటికందే సమయాన కాయిలు(**coil**) కాల్చుకొనిందే!ఎట్టబ్బా! — అనుకొని తలకాయ గీరుకున్నాడు.

కేశవులునాయుడు యింటికి పోను మనుసొప్పక బావి చుట్టూతానే తిరగతా వుండిపోయినాడు. ఇంతలోనే గంట ఏడున్నర అయిపొయ్యేసరికి —సిద్దమనాయుడు బావి దగ్గిరికి వచ్చేసినాడు. ఏడున్నర నుంచి తొమ్మిది గంటలదాకా బావి ఆయన పరం. సిద్దమనాయుడు మిసినీ సిచ్చి నొక్కబోతుంటే కేశవులు





నాయుడు లోగొంతుతో చెప్పినాడు: "వారే, కరంటు రెండు పేసుల్లో వచ్చినట్టుందాది. శెనిగితోట దగ్గిరికి పోయి వచ్చేసరికి చూద్దును గదా— కాయిలు కాలిపోయి వుండింది, కర్మ!"

అన్న మాటలు విని సిద్దమనాయుడికి గుండెల్లో గభీమనగా , "ఇది కర్మ గాదు, పొగరు! మిసినీ వేసిన మనిషి మిసినీ దగ్గిర కాపెట్టుకొని వుండక—కయ్యాల దగ్గిరికి ఎందుకు పోతివి? ఉడతలు పట్టేదానికి పోతివా, ఎట్టా? థూ థూ—" అంటూ నోరు జేసుకున్నాడు. కేశవులు నాయుడి మనుసులో కలుక్కుమనింది. ఏదో అందామని ఆయన నోరు తెరిచేసరికి నిప్పుల మీద నడిచినట్టుగా సిద్దమనాయుడు కయ్యల దగ్గిరికి పోతూ కనిపించినాడు.

ఆరేండ్లయ్యింది—ఆ మిసినీ కొని. ఇదే తొలిసారి కాయిలు కాలడం. కాయిలు కాలిపోవడం మొదులయింది కాబట్టే—యింక కొత్త కాయిలు చుట్టించినా దాని బతుకింక అంతే. మూడు మూణ్ణాళ్ళకూ కాలిపోతుంది.

కేశవులు నాయిడిదంటే శెనగ తోట. కానీ సిద్దమ నాయుడిది వరిమడి. ఇంట్లోజనం ఎక్కువ గదా. అందుకని ఏడుగుంటల్లోనూ వరిమడే వేసినాడు. ఇప్పుడా మడి ఎన్నును పొట్టలో పెట్టుకొని వుండాది. శెనగతోట అవితే నీళ్ల లేకపోయినా నాలుగుదినాలు నోర్చుకొంటాది. కానీ వరిమడి పాలుతాగే పసిబిడ్డతో సమానం. దినమ్మూ నీళ్ల పారాల్సిందే.

సిద్దమనాయుడికి గుక్క తిరక్కుండాపోయింది. అదే బావిలో పన్నెండు గంటల భాగం వుండిన అయిదె కరాల రైతుతో మాట్లాడి ఆయన మిసను వేసుకునే ఏర్పాటు చేసుకున్నాడు. ఆరైతు మోటారు — అయిదు ఆర్సుపవరుది. గంటకు నాలుగు రూపాయలు లెక్క. గంటలో సిద్దమనాయుడి వరిమడి నిండిపోయింది నీళ్లతో.


సిద్దమనాయుడు పని ముగించుకొని యింటికి వచ్చేసినాడు. మొగుడు అదొక మాదిరిగా వుండడం చూసి, "మొకం మటమటలాడిస్తావుండావు. ఏమికత?" అనడిగింది నీల.

మొగుడు చెప్పింది విన్నాక నీల తలపట్టుకొని కూర్చొనింది. ఇంక అక్కడ వుండలేక సిద్దమనాయుడు వీధిన పడినాడు. డెబ్బైదాకా గడపలు వుండిన ఆ వూళ్లో కృష్ణమనాయుడు — అని వొక ఇరవై అయిదేండ్లవాడు మోటార్లకు కాయిలు చుట్టడం నేర్చుకుని వుండాడు. ఆ చుట్టుపక్కల వూళ్లల్లో కూడా కృష్ణమనాయుడు పని చేస్తాడు. సిద్దమనాయుడు నేరుగా కృష్ణమనాయుడి యింటి గడప ఎక్కినాడు. ఎప్పుడూ యింటిదగ్గిర దొరకని కృష్ణమనాయుడు ఆరోజు ఇంట్లోనే వుండినాడు.

"వారె, కిష్టా! నీతో పనిబడిందిరా. ఇన్నాళ్లా నిన్ను తలవకుండా వుంటిని. ఈరోజే నీతో పనిబడిందిరా, నాయాలా!" అంటూ తిన్నెమీద కూర్చున్నాడు సిద్దమనాయుడు.

"నీ మోటరు కాలిపోయిందా, ఎట్టా?" అన్నాడు కృష్ణమనాయుడు.

"నా మోటారు ఎందుకు కాల్తిందిరా! మా




మూగిమొకం నాయాలు(అన్న)వొజ్రం అట్టా(లాంటి) మోటార్ని కాల్చేసినాడు". అన్నాడు సిద్దమనాయుడు.

"ఏం మాటలు బావా, అవి? నీ మోటారు కాలిపోయింది, ఆరు ఆరున్నర గంటలకాడ కదా! అవును, నాకు తెలుసు, అప్పుడు కరంటు రెండు పేసుల్లో వొచ్చింది. దానికి ఎవుడేం జేసేది? అందునా నీ కాయిలు బాగా వీక్ అయివుంటాయిలే!" — అని చెప్పినాడు కృష్ణమనాయుడు. అతగాడి మాటతీరు సిద్దమనాయుడికి నచ్చింది గాదు. అక్కడే కూర్చుని కృష్ణమనాయుడి పెండ్లాం చేత గలాసుడు నీళ్ల తెప్పించుకొని తాగినాడు. కాసేపు నిమ్మళపడినాక సిద్దమనాయుడికి కూడా నిజమేననిపించింది. 'అప్పట్లో మిసినీ దగ్గిర నేను వుండినా కాలిపోయి వుండును.' అనుకున్నాడు.

సిద్దమనాయుడు యిందాకా మాట్లాడిన (కరుకు) గొంతుతో గాకుండా వేరొక గొంతుతో అన్నాడు: "నిజమేరా కిష్టా, నువ్వు జెప్పింది నిజమే! అవితే మన యెచ్చరికలో మనం వుండాల గదా.

ఆపైన దేముడి యత్నం. మనమేం పెద్దపెద్ద రైతులమా! మిసిని వేసిన మనిసి మిసిని కాడనే వుండాల గదా. అదీ నాకోపం."

"మిసిని వేసిన మనిసి మిసిని కాడనే వుంటే వరిమడి కాడికి నీళ్లెట్ట పోతాయి?" అన్నాడు నవ్వి కృష్ణమనాయుడు.

"సరే, ఆ సబువులు (వేళాకోళం మాటలు) అక్కడ కట్టిపెట్టరా, నీ ఆలి ముండమొయ్యా!...కిష్టా! యెల్లాలకల (వెల్లికిలా) పడుకోని ఎంగిలూంచుకుంటే మన మొకాన్నే పడితింది గదా! సిగ్గు వొదిలేసి చెప్పతా వుండా—నా బిడ్డల్ని మూడుపూటలకొకపూట పొస్తులు పెడతా వుండాను రా! నీలిగి తంతే—నాయింట్లో పైసా లేదిప్పుడు. ఈ కష్ట కాలంలన నేనేమి చెయ్యాలనో చెప్పు? కాయిలు చుట్టించేదానికి మూడునూర్లయినా చలవ (ఖర్చు) అవతాది గదా. నేనూ నా భాగం నూటాయాపై రూపాయిలు యిచ్చుకోవాల. నా తరం గాదిప్పుడు. అందునా మా అన్నే కాయిలు కాల్చినాడు ఈ డబ్బు ఆయన్నే పెట్టుకోమను. రేపో ఎల్లుండ కాయిల్ని కట్టించెయ్యమను. నా మోటారు కాయి కాలిపోయిందని తెలిసిన కాడనుంచి—నా పెండ్లం నె మీద చేతులు తియ్యనే లేదురా!" అన్నాడు సిద్దవ నాయుడు.

ఈ మాటలన్నీ విని కృష్ణమనాయుడు పొడుగ్ గాలి వొదిలి, "మీ అన్నకు చెప్పి చూస్తా" అన్నాడు.

"చెప్పి చూడడం గాదు. వొప్పించాల." అంటూ తిన్నె దిగినాడు సిద్దమనాయుడు.

ఆ ఇద్దరూ వీధిలోకి వచ్చినారు. సిద్దమనాయుడ వాళ్ల యింట్లోకి పోయినాడు. కృష్ణమనాయుడు— కేశవులు నాయుడి ఇంట్లోకి నడిచినాడు.

ఈ రాయబారం గురించి పెళ్ళానికి చెప్పినాడ సిద్దమనాయుడు. పక్కింట్లోఏమి జరగతా వుందో విండ మని నీలా, సిద్దమనాయుడులు చెవుల్ని యెడం చేస కున్నారు. అప్పుడనంగానే 'అమ్మా, అమ్మా... అంటూ ఏదో చెప్పబోయిన సరస్వతిని చూసి నీల— నోటి మీ మూపుడు వేలు వేసి—సైగజేసింది. సరస్వతి మళ్ల నోర తెరిచింది గాదు.

పక్కింట్లో కృష్ణమనాయుడ్ని అంతా మాట్లాడనిచ్చి సరోజ వొకే మాట అనింది: "కిష్టన్నా! నామొగుడ కిరసనాయిలు పోసి అగ్గిపుల్ల గీసి ముట్టించి, కాయిల్ని కాల్చేసి వుంటే చెప్పు. నేనే మూడు నూర్లు భరించు కోని కాయిలు చుట్టిస్తా." ఈ మాటలు విని నీల (యివతల యింట్లో నుంచి) మొగుడి మొకంలోకి చూసింది. ఇంతలో కేశవులు నాయుడు నోరు తెరిచి, "నా బండాట (గోరమైన బతుకు) కూడా మా తమ్ముడి కన్నా ఈ(హీ)నంగా వుండాదిరా కిష్టా చెప్పు కుంటే బైసాట్లు (అవమానం) మొన్న వొక మొక్కు (బడి)వుండి కొండకు పోవడానికి నూరు రూపాయలు అప్పు తెచ్చినాను. అదీ నా పరిస్తితి. మూడునూర్లు పెట్టి వొక్కడ్నీ కాయలు కట్టించ లేను. నా బాగం నేను (150 రూపాయలూ) అప్పుజేసి ఇస్తానంతే!!' అనేసి

నాడు.

కృష్ణమ నాయుడు ఒక్క నిముసం తరువాత సిద్దమ నాయుడి యింట్లోకొచ్చి నోరు తెరవబోతే, ఏం చెప్పొద్దు అన్నీ విన్నాము.''అనింది.

''ఇంగొక మార్గం లేదు బావా. చెరి నూటయాభై రూపాయలు వేసుకొని కాయలు కట్టించి, పైరు కాపాడు కోవడమే!'' అన్నాడు కృష్ణమ నాయుడు.

''నాకా సంగతి ముందే తెలుసున్నా. అయినా బుద్ది పియ్యి తినటం వల్లనేను నిన్ను వాళ్లదగ్గరికి పంపించిన. నాకు పగోళ్లైనా పొకపైసా సగాయం చేస్తారే గాని వాళ్లు చేస్తారా ఏమి? సరేలే, నువ్వు పద. నేను రేపుసందేళ లోపల నాభాగం నూటయాభై ఇచ్చేస్తా. రేపు వాళ్లదగ్గర నువ్వే పసూలు జేస్కో. ఎల్లుండు కంతా మిసినీ రడీ అయిపోవాల. నువ్వే తిరపతి పోయి కొత్త కాయిలు తెచ్చుకో. సరేనా?'' — గంబీరంతో అన్నాడు సిద్దమ నాయుడు. కృష్ణమనాయుడు వాళ్ల ఇంటికి కదిలినాడు.

ఆ రాత్రి అన్నంతిన్నాక ముప్పై పైసల బీడీలు కాల్చినా నిద్దర పట్టింది గాదు సిద్దమనాయుడికి. నీల కూడా మేలుకునే వుండింది. ''ఎందుకు ఆ రీతిగా కుమిలిపోయేది! ఎట్టరాసి వుంటే అట్ట జరగతాది! నువ్వేమీ మధనపడబోకు!'' అనింది నీల.

తెల్లవారినాక సిద్దమనాయుడు — మునిరత్నమ నాయుడ్ని కలిసినాడు. మునిరత్నమనాయుడు కట్టె (కలప) వ్యాపారం చేసే మనిషి. వూళ్లల్లో ఎవురైనా చెట్లు అమ్మేస్తావుంటే - కొని, వాటిని నరికి ఆ కట్టెని




ఎద్దుల బండ్లతో తిరుపతి చేర్చి అమ్మేస్తాడు.

సిద్దమనాయుడి కయ్యికీ, కేశవులునాయుడి కయ్యికీ నడుమ వొక బిరసల చెట్టు వుండాది. అన్నాదమ్ముళ్లి ద్దురూ వేరుపడేటప్పుడు ఆ చెట్టు ఫలానా వాళ్లదేనని తేలింది గాదు. ఆ చెట్టును బేరానికి పెట్టినాడు సిద్దమ నాయుడు. 'మీ అన్నను వొకమాట అడిగినావా?' అనికూడా అడగలేదు మునిరత్నమనాయుడు. సరిగా నూటయాభై రూపాయిలకేబేరం కుదిరింది. ఆచెట్టును అంతకు ముందు మునిరత్నంనాయుడు చూసే వుండి నాడు. ''మద్యానం పన్నెండు గంటలకు వస్తాను, చెట్టు కాడికి. డబ్బు అప్పుడే యిస్తాను సరేనా?'' అన్నాడు మునిరత్నమ నాయుడు. వొప్పుకున్నాడు సిద్దమ నాయుడు.

సిద్దమనాయుడు ఈ సంగతి అన్నకూ వొదినకూ తెలియకుండానే వుండాలనుకున్నాడు. 'తీరా మునిరత్నం నాయుడు చెట్టును పడగొట్టేసినాక, నూటాయాభై రూపాయలు మనచేతిలో పడిపోయినాక, ఎవ్వూరూ ఏమీచెయ్యలేరు గదా. మూతి (మొకం) నల్లంగా పెట్టు కోని వొకమాట అంటే అననీ గాక!' అనుకున్నా డాయన.

మద్యానం పన్నెండు గంటలకాడ మునిరత్నమ నాయుడు ముగ్గురి పనివాళ్లను తోడుకొని, రంపం, గొడ్డళ్లు, కత్తులతో చెట్టుకాడికి చేరుకున్నాడు. డబ్బు చేతికి తీసుకోవడానికి గాను సిద్దమనాయుడు కూడా అక్కడికి వచ్చినాడు.

శెనగతోట కయ్యిలో పచ్చికసువు కోసుకుంటూ వుండిన సరోజ — చెట్టుదగ్గిర వ్యాపారస్తుడు రంపంతో వుండడం చూసి గసపోసుకుంటూ పరిగెత్తింది. ఆమె పరుగున చూసిన మునిరత్నమనాయుడు సిద్దమనాయుడి కళ్లా చూసినాడు.

''ఏం, మునిరత్నం బావా ఈరోజుదాకా నిన్ను పెద్దమనిషి అనుకున్నా. కడుపు కడుపు. మా చెట్టు


# జిల్లెళ్ళమూడిలో అమ్మ విగ్రహ ప్రతిష్ఠ



ప్రభవ నామ సంవత్సర చైత్ర శుద్ధ ఏకాదశి 8—4—1987 అమ్మ జన్మదినోత్సవం నాడు అనసూయేశ్వరాలయంలో అమ్మ విగ్రహం ప్రతిష్ఠించుటకు నిర్ణయ మయినది.

అమ్మ విగ్రహ నిర్మాణమునకు ప్రతిష్ఠానమునకు జిల్లెళ్ళమూడి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి ఆఫీసులో ప్రత్యేకంగా ఎకౌంటు తెరువబడినది.

విరాళములు పంపదలచినవారు చెక్కులు, డ్రాఫ్టులు ''అమ్మ విగ్రహ ప్రతిష్ఠాన నిధి''— అని వ్రాసి,

కార్యదర్శి,
శ్రీ విశ్వజననీ పరిషత్,
జిల్లెళ్ళమూడి-522 114కి పంపగలరు.

జిల్లెళ్ళమూడి,
31 7 86.

— శ్రీ విశ్వజననీ పరిషత్.



# చరక ఆయుర్వేద వైద్యశాల, చీరాల

ఆహారకల్తీ, మందులకల్తీ, వాతావరణ కాలుష్యంతో నిత్యం ఎన్నో విధాలయిన రోగాలతో ఏ మందులకూ లొంగని రోగులకు ప్రపంచ ప్రసిద్ధిపొందిన ''కేరళ'' వైద్య పద్ధతులతో ''నవరఖిజి, ధారా, ఫిజిఖిల్, అభ్యంగము, నశ్యకర్మల'' ద్వారా

1. రక్తపోటు (HYPER TENSION), తలనొప్పి (NASAL ALLERGY, SINUSITIS, MIGRAINE)
2. పక్షవాతం (PARALYSIS), కీళ్ళవాతం (RHEUMATISM), FLUROSIS
3. చర్మరోగములు (SKINDISEASES) మొదలగు వ్యాధులకు గ్యారంటీ చికిత్స కలదు.

ఆంధ్రప్రదేశ్‌నందు ప్రప్రథమంగా అందరికీ అందుబాటులో వుండే విధంగా 'చీరాల'లో ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడు చున్నది. బయటి రోగులకు పరిమిత వసతి కలదు.

గమనిక: గాస్ట్రబుల్, అమీబియాసిస్, నాసల్ ఎలర్జీ (NASAL ALLERGY) రోగులకు RESEARCH CENTRE ద్వారా అత్యున్నత ఫలితాలతో గ్యారంటీ చికిత్స చేయబడును.

వివరములకు:

చరక ఆయుర్వేద వైద్యశాల
వాడరేవురోడ్, చీరాల-523 157.

VANI-ELR

కాద్నించి కదులు. దానిమీద నాకూ, నీలకూ సరిసమాన మైన పెత్తనం వుండాది. మమ్మల్ని ఒక మాటకూడా అడక్కుండా — ఈ వెట్టును నరికేటందుకు వస్తివే, నువ్వు పెద్దమనిషివేనా?'' అని కురుగ్గా అడిగింది సరోజ.

మరిది సిద్దమనాయుడి కల్లా తిరిగి, ''ఏమబ్బా, మామీద ఎందుకీ రీతిగా కత్తిగట్టినావు? నీకు దర్మంగా వుండదా? వొక్క రోజు మమ్మల్నిద్దర్నీ గొంతు పిసికి చంపెయ్. అంతేగాని ఎందుకీ రకం పనులకు పాలుపడి సాదిస్తావు?'' అనింది.

''మునిరత్నమన్నా! యింకా ఎందుకిక్కడ నాన్చేది? నీకంతగా వెట్టును నరకాలనే వుంటే — ముందు నన్ను నరికేసి మళ్ల నరుకు — ఆ వెట్టును!'' అని ఖండితంగా చెప్పేసింది సరోజ.

మునిరత్నమ నాయుడు మళ్లీ ఏమీమాట్లాడ లేదు. ''ముగ్గురు మనుషులకు పం(ని)చేటు చేస్తివి గదరా సిద్దా!'' అనేసి పోయినాడు.

తలతీసి మొల (క) వేసినట్టయింది సిద్దమనాయుడి పని.

వొదిన — అని కూడా తలవకుండా సిద్దమ నాయుడు పెళ్లాం దగ్గిరికి పోయి, ''వెట్టును నరకనీయ లేదు రాకాసి లంజ!'' అన్నాడు గట్టిగా.

నూటయాభై రూపాయలను అప్పుజేయడానికి మళ్లీ వీధిన పడినాడు.

## 6

నెలనాళ్ల మంచం మీదనే వుండిన సుందరమ్మ, వొకరోజు వచ్చిపోయింది. ఆ రోజు తెల్లవారి గొడ్లకొట్టం లోని పేడా చెత్త వూడుద్దాం గదా- అని వచ్చిన నీల కంటికి, సుందరమ్మ మొకం మీద నల్ల చీమలు పారాడుతూ కనిపించినాయి.

పీనిగను తీసుకొని వచ్చి యింట్లో ప(ం)డుకో బెట్టినారు. ఆ రోజంతా సరోజ, కేశవులు నాయుడు - నీల గుడిసెను వదలిపెట్టిన వాళ్ల గారు.

కేశవులు నాయుడు నూరు రూపాయలు (ఎక్కడో నుంచో అప్పు) తెచ్చి, పీనుగను వొలికిల మిట్ట చేర్చడాని కయ్యే సామాను కోసం వొక మనిషిని పంపే ఏర్పాటు చూసినాడు. మద్యానానికంతా పీనిగ వొలికిలి మిట్ట చేరింది. అక్కడ సుందరమ్మ చెవుల్లోని కమ్మలను ఎవురో పెరిచి, ఆమె పెద్దకొడుకైన కేశవులు నాయుడి చేతిలో పెట్టబోయినారు. అప్పుడు కేశవులు నాయుడు, ''మావాడి చేతికియ్.'' అని గొణిగినాడు. సిద్దమ నాయుడు కమ్మలను జాగర్త చేసుకొని, అక్కడనుంచి యింటికి వచ్చినాక పెళ్లాం చేతికి యిచ్చేసినాడు.

పీనిగతో పాటుగా పలకలు కొడుతూ (డప్పులు వాయిస్తూ) పోయిన అయిదారుమంది మాదిగవాళ్లు కూడా యింటికి వచ్చేసినారు. వాళ్లు యాభై రూపా యలు ఇవ్వందే జరగదని — కూర్చున్నారు. అడిగిం దానికన్నా పది తక్కువ యిచ్చి, వాళ్లను పంపించేసినాడు.

చావు ఖర్చు మొత్తం కేశవులు నాయుడే బరిస్తూ వుండడం గురించి - నీలకు చెప్పినాడు సిద్దమనాయుడు.

అప్పుడు నీలనవ్వి, '' 'చావుకర్చు నువ్వు పెట్టు, చెవి కమ్మల్లో బాగం దొబ్బవచ్చు' నని గాని నీ వొదిన చెప్పిందా, ఎట్ట?'' అనింది. సిద్దమనాయుడు కూడా నవ్వి ఏమీ మాట్లాడలేదు.

సుందరమ్మ చచ్చిపోయిన-పదారోనాడున-దినం జరప దానికి నిర్ణయం అయింది.

దినానికి వూళ్లో యింటికొక మనిషి లెక్కన (చొప్పున) వస్తారు. అరమూట (బస్తా) బియ్యమైనా చలవ (ఖర్చు) అవతాయి. ఇంక ఆ సామానూ ఈ సామానూ వుండనే వుండాది గదా! దానికి నూరు రూపాయలైనా అవతాది.

''మా అన్నను అరమూట బియ్యం కొనివ్వమను. మిగతా దినం కర్చంతా నేను బరించుకుంటాను.'' - సిద్దమనాయుడు అన్న దగ్గిరికి వొక మనిషిని రాయబారం పంపినాడు. ఆ ఆడమనిషి కేశవులునాయుడి దగ్గిరికి పోయి చెప్పింది.

కేశవులు నాయుడుకోపంతోయిక్కడ ఎగిరి అక్కడ దూకినాడు: ''అంతా వాడు ఆడిందే ఆటగా వుండాదే! చావు కర్చు అంతా నేను బరించుకుంటిని గదా, మావాడ్ని వొక నయాపైసా అడిగితినా? బియ్యం నన్ను కొనమంటాడా ఆఅన్నాయస్తుడు? వాడికిరేపో ఎల్లుండో (వరి) మడి కొస్తే-పదైదు మూటల వడ్లగింజలు అవ తాయి గదా! వాటిల్లో వొకమూట వడ్లగింజల్ని-దినం కోసరం కర్చుపెట్టలేడా చాదిశెనగతోట అయిపోయింది. నాదీ వరిమడి గాని అయివుంటే నేనే ముందరుండి దినం కూడాజరిపిద్దును!'' అన్నాడు కేశవులు నాయుడు.

రాయబారం పోయిన ఆ ఆడమనిషి, నీల తరపున వొక మాట అని చూసింది:

''పదిమూటల వడ్లగింజలు అవతాయి. సరే. కానీ సిద్దడికి యిద్దరు పిలకాయలు గదా ఆ పది మూటలు ఎన్ని దినాలు ఆగతాయి?''

(పక్కింట్లో జరుగుతున్న మాటలన్నీ నీలా, సిద్దమ నాయుడు వింటూనే వున్నారు.)

నీల తరపున మాట్లాడిన ఆడమనిషితో చెప్పింది సరోజ: ''వాళ్లకు ఇద్దురు పిలకాయలు వుండారు. ఎప్పుడే అదేమాట! మాకు బిడ్డల్లేరు! వాళ్లకు వుండారు!! ఆ మాట కూడా యింక అనలేరు గదా!''

అప్పుడా ఆడమనిషి అడిగింది: ''అదేందే సరోజా, అట్ట మాట్లాడతుండావు? నీళ్లుపోసుకొని వుండావా, ఏంది?''

''అవునక్కా. రెండు నెలలుగా అంటు (ముట్టు) కాలా. దేముడు యిన్నాళ్లకు దయదలిచినాడు.'' అని సరోజ అనడం నీలా, సిద్దమనాయుడు విన్నారు.

ఆ రాత్రి నీల - సరస్వతినీ, ఆర్ముగాన్నీ దగ్గిరికి తీసుకొని, ''మీకు ఎవురుండారు నా బిడ్డలాలా! ఒక పెద్దమా, వొక పెదనాయినా? వొక అత్తా, వొక మామా? మీరు దిక్కులేని పచ్చులు గదంద్రా. మీ అమ్మ రెక్కలూ, మీ అయ్య రెక్కలూ తప్పించి మీకు ఆస్తులేమి వుండాయిరా, యెర్రి నాగన్నలాలా!'' అని ఏడుపు పాటపాడింది.



అంకితం:

* బూమిన పుట్టగూడని మహన్న బావులు మా అమ్మ శ్రీమతి నామిని చినక్కకు, శ్రీ నామిని నారప్పనాయుడుకు

-సినబ్బ.

